# యేసు మన నిజమైన స్నేహితుడు

## గృహాలను దర్శించడం గూర్చి పిల్లలకు బోధించండి

క్రింది వాటిలో నుండి ఏ కార్యక్రమాన్నైనా ఎన్నుకొండి. యేసు మరియు ఆయనస్నేహితుడైన లాజరు కథను ఒక పెద్ద పిల్లవాడు గాని టీచర్‌గాని చెప్పాలి. లేదా చదివి వినిపించాలి. (యోహాను 11:1–44) యేసు అందరి గృహాలను ఎలా దర్శించేవాడో అది వివరిస్తుంది. ఆయన తన స్నేహితులను ప్రేమించాడు మరియు వారికి నూతన జీవాన్ని ఇచ్చాడు.

క్రింది **పటం గీయండి** దానిని చూస్తూ పిల్లలను కూడా పటం గీయమని చెప్పండి లేదా రంగులు వేయమనండి.



కథ చెప్పిన తర్వాత క్రింది ప్రశ్నలడగండి. ప్రతి ప్రశ్న తర్వాత జవాబు సూచించబడింది.

1. అనారోగ్యంగా ఉన్న తన స్నేహితున్ని దర్శించడానికి వెళ్ళేముందు యేసు రెండు రోజులు ఎందుకు ఆలస్యం చేశాడు? *(4వ వచనం చూడండి)*
2. లాజరు చనిపోయిన తర్వాత అతడు నిద్రిస్తున్నాడని యేసు ఎందుకన్నాడు? *(4వ వచనం – ఎందుకంటే లాజరు అలాగే మృతునిగా ఉండబోవడంలేదు గనుక)*
3. సమాధిని చూసినప్పుడు యేసు ఏం చేశాడు? *(35వ వచనం)*
4. యేసు నందు విశ్వాసముంచిన వారు చనిపోతే ఏం జరుగుతుంది? *(25వ వచనం)*
5. లాజరు సమాధి నుండి బయటకు వచ్చినప్పుడు ఏం ధరించుకొని ఉన్నాడు? *(44వ వచనం)*

కథలోని ముఖ్యమైన భాగాలను నాటికగా ప్రదర్శించండి. ఆరాధనను నడిపించే ముఖ్యనాయకునితో కలిసి పిల్లలు నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.

- పిల్లలు నాటికను సిద్ధపరుస్తుండగా వారితో మీ సమయాన్ని వెచ్చించండి.
- కథలోని అన్ని విషయాలు అన్ని భాగాలు ప్రదర్శించనవసరంలేదు.
- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడండి.

**పెద్ద పిల్లలు లేదా పెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి.**

**కథకుడు :** కథకుడు కథను వివరిస్తూ మధ్యమధ్యలో పిల్లలు ఏంచేయాలో ఏం మాట్లాడాలో జ్ఞాపకం చేస్తుండాలి.

**యేసు,**

**మరియ, మార్త**

**చిన్న పిల్లలు** క్రింది పాత్రలు ధరించాలి

**శిష్యులు**

**తోమా**

**సందేశకుడు**

**లాజరు**

**సమాధివద్ద గుమిగూడిన జనం.**

## మొదటి భాగం

**కథకుడు :** యోహాను 11:1–6 నుండి కథలోని మొదట భాగం చెప్పాలి. తర్వాత "లాజరు ఏమంటున్నాడో వినండి" అనాలి.

**లాజరు :** నా ఆరోగ్యం అసలు బాగాలేదు. నేను చనిపోతానో ఏమో!

**మార్త :** రాయబారీ! యేసు వచ్చి తన స్నేహితుని స్వస్థపరుచునట్లు రమ్మని త్వరగా వెళ్ళి చెప్పుము.

**సందేశకుడు :** పరుగెత్తుకుంటూ యేసు దగ్గరికి వెళ్ళి యేసూ నీ స్నేహితుడైన లాజరు చాలా అనారోగ్యంగా ఉన్నాడు, దయచేసి త్వరగారా!

**యేసు :** దేవుడు మహిమ పర్చబడాలంటే నేను మరికొన్ని రోజులు ఆగాలి. ఎందుకంటే ఇది మరణంతో ముగిసే కథ కాదు (అంటూ కూర్చుంటాడు)

**కథకుడు :** కొన్ని రోజులు గడిచిపోయాయి.

**యేసు :** లేచినిలబడి, ఇప్పుడు వెళ్ళాల్సిన సమయం వచ్చింది"

**శిష్యులు :** యేసూ నీవు లాజరు ఇంటికి వెళ్ళొద్దు. అక్కడి యూదులు నిన్ను చంపడానికి ప్రయత్నిస్తున్నారు.

**యేసు :** లాజరు కేవలం నిద్రపోతున్నాడు. అతన్ని లేపుదాం (అని అంటూ లాజరు ఉంచబడిన సమాధి వద్దకు వెళ్తాడు)

**తోమా :** అలాగైతే మనం కూడ వెళ్ళి యేసుతో పాటు చనిపోదాం.

## రెండవ భాగం

**కథకుడు :** యోహాను 11:17–28 నుండి కథలోని రెండవ భాగం చెప్పాలి తర్వాత మార్త ఏమంటుందో వినండి అనాలి.

**మార్త :** ఏడుస్తూ లాజరును ఒక గుడ్డతో చుడుతుంది తర్వాత ఒక టేబుల్ క్రింద నేలమీద పడుకో బెడుతుందా ఆ తర్వాత యేసు రావడం గమనిస్తుంది వెంటనే ఆయన దగ్గరకు వెళ్ళి "ప్రభువా లాజరు చనిపోయి నాలుగు రోజులయ్యింది" నీవు ముందే వచ్చి ఉంటే అతడు చనిపోయే వాడు కాదు.

**యేసు :** నీ తమ్ముడు తిరిగి బ్రతుకుతాడు. నేనే పునరుత్థానమును జీవమునైయున్నానని నీకు తెలియదా?

**మార్త :** అవును నాకది తెలుసు.

**కథకుడు :** యోహాను 11:29–44 నుండి కథలోని మూడవ భాగం చెప్పాలి. తర్వాత యేసు ఏమంటున్నాడో వినండి అనాలి.

**యేసు :** మరియ ఎక్కడ?

**మరియ :** (పరుగెత్తుకుంటూ వచ్చి) "ప్రభువా నా సోదరున్ని ఎందుకు చావనిచ్చావు?

**యేసు :** నాకు చాలా విచారంగా ఉంది. సమాధి ఎక్కడుందో చూపించండి.

**మరియ :** లాజరు ఉండబడిన సమాధిని యేసుకు చూపిస్తుంది.

**యేసు :** సమాధిలో ఉంచబడిన లాజరును చూసి కన్నీళ్ళు విడుస్తాడు. (కళ్ళు తుడుచుకోవాలి)

**సమాధివద్ద ఉన్న జనం :** చూడండి అతన్ని యేసు ఎంతగా ప్రేమించాడో, అవును యేసు చాలా సార్లు లాజరును కలుసుకోవడానికి అతని ఇంటికెళ్ళేవాడు.

**యేసు :** (గట్టిగా) లాజరూ బయటికి రా!

**లాజరు :** లేచి నిలబడతాడు. అతని శరీరం చుట్టూ బట్ట చుట్టబడి ఉంటుంది.

**యేసు :** ఆ సమాధి వస్త్రాలను తీసేసి అతన్ని వెళ్ళనివ్వండి.

**సమాధివద్ద జనం :** లాజరుకు చుట్టిన వస్త్రాన్ని తీసేస్తారు. తర్వాత "ఎంత ఆశ్చర్యం! చనిపోయిన వాన్ని బ్రతికించాడు ఈ యేసు ఎవరు?"

**కథకుడు :** నాటిక అయిపోయిందని ప్రకటించి సహాయపడిన వారందరికి వందనాలు చెప్పాలి.

**తర్వాత**

**ప్రశ్నలు :** ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే, ఈ పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను కూడా వారు పెద్ద వారినడగవచ్చు.

**చర్చ :** మనం గృహాలను దర్శించడం ద్వారా ఇతరులకు పరిచర్య చేయగల విధానాలను వివరించే ఉదాహరణలు చెప్పాలి.

పిల్లలు చూచి గీయునట్లు, ఆహారము బల్లమీద వుంచబడియున్న ఒకపటమును గీయుము.



- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడాలి.
- వారు తాము గీసిన పటాలను ఆరాధన సమయంలో పెద్ద వారికి లేదా ఇంట్లో తమ తల్లిదండ్రులకు చూపించాలి.
- ఆహార పదార్థాలున్న బల్ల యొక్క పటం మన గృహాలలోకి యేసు ఆత్మ ఏ విధంగా వస్తుందో మనకు నూతన జీవమెలా ఇస్తుందో వివరిస్తుందని చెప్పాలి. మనం ఇతరుల గృహాలను దర్శించి వారికి ఆయనను గూర్చి చెప్తామని కూడా అది వివరిస్తుంది.
- మన హృదయ ద్వారం వద్ద నిలుచున్న యేసును గూర్చి కూడ చెప్పవచ్చు.

ప్రకటన 3:20 **కంఠస్థం చేయండి.**

**కవిత** కీర్తన 145:15, 16 మరియు 18 వచనాలను ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున ముగ్గురు పిల్లలు కంఠతా చెప్పాలి.

**ప్రార్థన :** దేవా నీ యందు విశ్వాసముంచే వారి కొరకు నీవు అద్భుత కార్యాలు చేస్తావు. నీవు మాతో పాటు జీవిస్తున్నావు మాకు నూతన జీవితం ఇస్తావు. మేం మరణించినప్పుడు మమ్మల్ని మరణం నుండి లేపుతావు. నీతోపాటు నిరంతరం నీవున్నచోటే మేం కూడ జీవించే అవకాశం ఇస్తావు. ఇతరులను దర్శించి వారికి పరిచర్య చేయడం ద్వారా నీకు మా కృతజ్ఞత తెలుపుకోవడానికి సహాయంచేయి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net